
ఆంధ్రజ్యోతి పత్రిక

# మార్పు

కేతు విశ్వనాథ రెడ్డి



చిన్నప్పటినుంచీ కథలంటే చెవి కోసు కోవటం అలవాటయింది. [illegible] చెప్పే వాళ్ళున్నా. రాసేవాళ్ళున్నా నాకు [illegible] ఇష్టం. మనకు తెలీని లోకాన్ని గూర్చి వాళ్లు చెబితే రాస్తే చెవులు కోసుకోమా? కళ్లు ఆనంద పారవశ్యంతో మూసుకోమూ?


మరీ చిన్నతనంలో మా జేజి చెప్పిన దయ్యాల కథలతో నా కథల కుతూహలం మొదలయింది. కిప్పటికీ జ్ఞాపకం, మా జేజి పదే పదే చెబుతున్న ఒక కథలో మా అబ్బ గ్రామ మునసబు రంగారెడ్డి దమ్మిడీ ఖర్చు లేకుండా దయ్యాలతో యాభై ఎకరాల [illegible] కోయించాడు [illegible] మా అబ్బనూ, దయ్యాలనూ నేను చూళ్లేదు. మా అబ్బతోనే ఆ సత్యకాలం పోయిందని, పిదపకాలం వచ్చిందని మా జేజి చెప్పేది. అదేదో పోయినందుకు, ఇంకేదో కొత్తది వచ్చినందుకు ఆ రోజుల్లో నేనెంత బాధపడ్డానో! నేను ఎలిమెంటరీ క్లాసుల్లో వున్నప్పుడు మా జేజి పోయింది. ఆమెతో బాటు కథలు చెప్పే సత్యకాలమూ పోయింది. ఆ తర్వాత స్కూల్లోని పాఠాలే నాకు గతి. అయితేనేం వాటినిండా పురాణ కథలే కథ! నవ్వెంతో ఆకట్టుకున్నాయి.

హైస్కూలు చదువులు పూర్తి అయేసరికి కాశీమజిలీలు, బేతాళ కథలు మొదలుకొని 'చచ్చి బ్రతికిన మనిషి' దాకా చదివేశాను. కాలేజీ రోజుల్లో నా గుండెల్లో మధురోహలను నింపిన, నా నరాల జివ్వు జివ్వుమని పించిన ప్రబంధ కథలు మొదలుకొని అడ్డమొచ్చిన కథలన్నీ చదివి పారేశాను. నేను చదివిన కథల లోకమే అద్భుతమైంది. పిప్పరమెంట్లలాగా తియ్యనైంది! రమ్మ్తలాగా మత్తెక్కించేది. [illegible] [illegible]విన,

ఎం. ఏ తెలుగు కూడా ఈ రకం కథా లోక నిర్మాణ కలాపానికి పోషణకు ఎంతబాగా తోడ్పడిందో! వెధవది ఈ స్థితిని ఎక్కువ కాలం అనుభవించలేకపోయాను. ఎం. ఏ. అయిపోయింది. ఇంకా ఉద్యోగం రాలేదు. ఈలోపు మా నాన్న పోయాడు. మా అప్పు. మా నాన్న నల్లచేసిన తెల్లకాగితాలను మా ఆస్తి దాదాపు హరించుకొనిపోయింది. మా నాన్నతోనే గ్రామ మునసబుగిరీ పోయింది. ఆయన మిగిలించిందల్లా రెండెకరాలనూ, మా అమ్మనూ, ఎం.ఏ. పాసైన నన్నూ, తమ్ముళ్ళిద్దరినీ, పెళ్ళికెదిగిన చెల్లెలినీ. నాకేమయిందో కాని, నేను విన్న, చదివిన కథల్లోలాగా నా జీవితం పండించుకునేందుకు మొదటిసారిగా ఆశ్చర్యపడ్డాను. ఏదో తెలీని, ఎవరిమీదో అర్థం కాని అసహనం. కోపం నాలో కలగటం మొదలైనాయి. ఈ రోజుల్లో నేనొక కథ చదివాను. ఈ కథలో ఒక నిరుద్యోగి ఆత్మహత్య చేసుకుంటాడు. ఈ కథ పేరు హత్య. ఈ కథతో తాదాత్మ్యం చెందాను. కథలోని యువకుని ఆత్మహత్యకు దారితీసిన పరిస్థితులు నేనూ అనుభవిస్తున్నట్టు రూఢి అయింది. ఇది నా జీవితంలో ఒక కొత్త అనుభవం: కథగా తెలిసిన లోకం! ఆ కథలోని పాయింటు - నిస్పృహుడైన నిరుద్యోగి ఆత్మహత్య నన్ను వెర్రి కుక్కలాగా వెంటాడింది కొన్నాళ్ళు. కలెక్టరు ఆఫీసులో కాపియిస్టుగా నాకు టెంపరరీ ఉద్యోగం దొరకడంతో ఈ వెర్రి కుక్క నన్ను తరమటం మానేసింది.

"హత్య" రాసిన రచయితదే మరో కథ చదవటం పడింది. రోడ్డు కంకరకొట్టి బతికే ఒక హరిజన స్త్రీ సరైన తిండి తిప్పలేక జబ్బుపడ్డ తన బిడ్డ జబ్బు నయం చేయించాలనుకుంటుంది. సరైన తిండీ, వైద్యమూ లేని ఆ బిడ్డ దారుణంగా చనిపోతాడు. ఈ "అభాగిని" నన్ను మరి కలచివేసింది. ఈ కథ చదవటంతో మా వూళ్ళో నాటు వైద్యునితో మందిప్పిస్తున్న మా చెల్లెలు టి. బి. నయం కాదనీ, ఆమె చనిపోవటం ఖాయమనీ తలడిలిపోయాను. అయితే కథలో లాగా మా చెల్లెలు చావలేదు. అందుకు సంతోషించటం బదులు నేను అప్పుడప్పుడు బాధపడ్డం మాత్రం వాస్తవం. ఈ రాక్షస లక్షణం ఎందుకుంటుందోనని నా తల తిరగటం మొదలైంది.



విటమిన్లు మరియు ఖనిజములు
మీ కుటుంబము యొక్క ఆరోగ్యమునకు ఎంతో అవసరము



వారికి తగినవన్నీ లభిస్తున్నాయా?

అవి లభించకపోతే, వారికి ప్రతి రోజూ విమ్‌గ్రాన్ బిళ్ళ యివ్వండి. రోజంతా మీ కుటుంబంలోని వారందరినీ ఉత్సాహంగా, శక్తివంతంగా ఉంచేందుకు విటమిన్లు, ఖనిజ పదార్థాలుగల విమ్‌గ్రాన్ వాడండి.

విమ్‌గ్రాన్®
వివిధ విటమిన్లు మరియు ఖనిజములుగల బిళ్లలు
11 విటమిన్లు + 8 ఖనిజ పదార్థములు





SQUIBB®
SARABHAI CHEMICALS LTD.

® ఇ. ఆర్. స్క్విబ్ & సన్స్ ఇన్‌కార్పొరేటెడ్ వారి రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కుకు చిహ్నం. దీని లైసెన్సుదారు ఉపయోగదారులు ఎస్‌సిఎల్.

ఒక విమ్‌గ్రాన్ మిమ్మల్ని రోజంతా శక్తివంతముగా ఉంచుతుంది

Shilpi-SC-2A/75 tel




సరిగ్గా ఈ రోజుల్లోనే యాదృచ్ఛికంగా పై రెండు కథలూ రాసిన జయచంద్రతో నాకు పరిచయమైంది. అతని పరిచయంలో కొత్త కథల లోకం కళ్ళముందు కొచ్చింది. అయితే ఆ లోకం నాకంత సులభంగా అర్థం కాలేదు.

మా వూళ్ళో జరిగిన ఒక గొడవతో కొత్త కథల్లోని పాత్రలూ, సన్నివేశాలూ వాటి నడిపించే శక్తులూ కళ్ళకు కట్టాయి. మావూళ్ళో మాదిగిండ్లు మాత్రం ఒక రోజు తగలబడిపోయాయి. ఊళ్ళో రైతులంతా మగపురుగు లేకుండా పరారీలో వున్నట్టు తెలిసింది. ఆ గొడవేదో మా యింటినీ చుట్టుకుందేమోనని భయపడి సెలవుపెట్టి మా వూరెళ్ళాను

పల్లకాల్పైన మాదిగిండ్లను చూశాను. చెల్లాచెదిరిపోయిన పాడెల్లాగా కొట్టాలు. మట్టి సమాధుల్లాగా కొట్టాల మొండి గోడలు. కాటికుండల బొచ్చెల్లాగా మాదిగిళ్ళలోని వాడు కుండల పెంకులూ, బొచ్చెలూ. ఇళ్ళు కాలుతున్నపుడు ఎంత భయంకరంగా వుండి వుంటుందో, కాటికాపరులు మాత్రమే చెప్పగలరు.

మా వూరి నుంచీ తిరిగి వచ్చిన ఆ పరునాడే జయచంద్ర కలిశాడు. మేం మామూలుగా కలిసే చోట్లో పార్కులో కూచున్నాం. జయచంద్రముందు నా బుర్రను తొలిచిందలా అసేయడం నా అలవాటు. ఉండబట్టలేక నేనే మా వూరి విషయం ఎత్తాను

"రోజుకు రూపాయ కూలీ ఇప్పుడెక్కడన్నా వుందా? అందుకే ఇప్పుడింత గొడవ. తాతల కాలం నుంచీ ఇస్తున్న రూపాయి కూలికే మాదిగెలు పనిచేయాలంటారు రైతులు. ఈ ధరల్లో అది గిట్టదన్నారు వాళ్ళు. కూలీ పెంచమన్నారు. దానికి రైతుల సమాధానంవింటే నవ్వాలో, ఏడ్వాలో తెలీదు. రైతులనేదేమంటె 'సారాయి తాగే నా కొడుకులకు ఎంతిచ్చినా ఒకటే. ఏమన్నా మిగిలించుకొని చస్తారా? ఒళ్ళు బాగ రెక్కి ఎప్పుడూ లేంది స్వతంత్రం వచ్చాక తిరగబడ్డం నేర్చుకున్నారు మక్కెలు విరగదన్నేవాళ్ళులేక. వ్యవసాయం ఖర్చులు అమితంగా పెరిగి అల్లాడుతుంటె కూలి పెంచాలట. యూరియా బస్తాలో మూటె ఇస్తున్నారుగా. పైగా రైతు ఖర్చులెన్నని? అడిగినంత కూలీ ఇస్తే రైతు ముంత మోయాల్సిందే.."

నిజమే' జయచంద్ర మాటకు నాకు ఒళ్ళు మండింది:

ఏం నిజం? కూలోళ్ళు ఒళ్ళు బలిసి సారాయి తాగరు. తాగితే మనం తాగుతాం."

జయచంద్ర నా దూకుడుకు జడుసుకున్నట్లుండ. నెమ్మదిగా అన్నాడు:

"నా అభిప్రాయం అదికాదు. వ్యవసాయం గిటు బాటు విషయంలో రైతులు చెప్పేది నిజమే,"

నచ్చ చెప్పాలని చెప్పాను:

"మీరనేది మరీ పేద రైతుల విషయంలో నిజం కావచ్చు. వాళ్ళకు కూలీల్ని పెట్టుకొనే స్తోమత వుండదు. నేను మాట్లాడేది వందల ఎకరాలు, మిల్లులు వుండేవాళ్ళ సంగతి. వాళ్ళకు వ్యవసాయం మాత్రమే కాదు. ఏదైనా గిట్టుబాటు అవుతుంది. వాళ్ళది పగటి దోపిడీ. ఇప్పటికీ వెట్టి చాకిరీ చేయించుకుంటున్నారంటే ఏమనాలి? మీరు నమ్మకపోవచ్చు. పొద్దున పేడకళ్ళు. గంజీ ఎత్తిపోయాలి. మధ్యాహ్నం రెండు గంటలదాకా పొలంపని. మిగతా అప్పుడు దంపటమో. విసరటమో. రాత్రి మంచాలు వేయటం దాకా- దాదాపు పంద్రెండు గంటలు పైగా గొడ్డు పని. సగం వెట్టి. ఆడ మగా, పిల్లా భేదంలేదు. వీళ్ళిచ్చే రూపాయకు నోరు లేని గొడ్లు కూడా పనిచెయ్యవు."

"కూలితోపాటు భోజనం ముప్పూటలా పెడతారు కదా! అదీ .."

"మాదిగోళ్ళకి పెటే భోజనం ఇంటి అల్లుళ్ళకు పెట్టినట్టు పెట్టరండీ."

నా వెక్కిరింపు జయచంద్రకు తగిలింది, కాస గూఢంగా అన్నాడు.

"కూలీ ఎక్కువడగటం సరే న్యాయమే. కాని వాళ్ళు చేసే ప్రతి పనినీ సమర్థించటం కూడా అంత మంచిది కాదు.

"ఏ పని సమర్థించటం?" అడిగాను.

"ఇదే రైతులు ఇళ్ళు విడిచి పారిపోతే వాళ్ళ ఇళ్ళమీదకు ఎళ్ళి ఆడవాళ్ళను బండబూతులు తిట్టడం. పైగా కమ్యూనిస్టులు వాళ్ళను తమ లాభంకోసం వెనకేసుకరావడం ప్రతి విషయంలో."

"అబద్ధం! ఒకవేళ ఇలాంటి సందర్భాల ఒకటో అరో మీరు చెప్పినట్టుకూడా జరగొచ్చు. కడుపుమండి కొడితే ఓర్పులుండవు. పైగ చదువూ సంస్కారం లేనివాళ్ళు. మనం ఇప్పటికీ బ్రాహ్మల తిడుతూనే వున్నాం కదా వాళ్ళెప్పుడో అన్యాయాలు చేశారని దానికేమంటారు? కొంపలు కాల్చారు. సాగుచేసుకుంటున్న బంజర్లను

డా॥ పి. వి. కె. రావు, B.A. సెక్స్ స్పెషలిస్ట్
వైద్యవిద్వాన్ - వైద్యాచార్య



నాస్త్రప్రయోగం, నరముల బలహీనత, అంగము చిన్నది. శీఘ్రస్ఖలనము. ఇక్కష్టము.సుఖరోగములకుమానసికవ్యాధులకు ఆయుర్వేద చికిత్స పోస్టుద్వారా కూడా చికిత్స గలదు.
రావూస్ క్లినిక్
టి. బి. రోడ్, తెనాలి. ఫోన్ 100.
SUVARNA

లాక్కోవాలని చూస్తున్నారు ఇక కమ్యూనిస్టుల సంగతంటారా అయినా వాళ్ళే ఎందుకు వెనకేసుకు రావాలో కూడా ఆలోచించాల్సిందే."

జయచంద్ర నా వైపు ఆశ్చర్యంతో చూశాడు. మనసులోది చెప్పాను.

"మీరీ విషయమై కథ రాస్తే బావుంటుంది, న్యాయం హరిజనులది. ఇళ్ళకు నిప్పు పెట్టింది ఎవరన్నా కావచ్చు. పెట్టించింది పెద్దరెడ్లు. నోట్లో మట్టికొట్టేది వాళ్ళే. ఈ అన్యాయం కథలో చెప్పాలి రాయండి. మీరు రాయగలరు."

"మీరనేది బావుంది సరే. ఎంత కోపాలొచ్చినా రైతులకు వాళ్ళ అవసరం వుంది కదా-ఇంత ఘోరం చేస్తారా అని హరిజనులు వాళ్ళ ఇళ్ళకు వాళ్ళే నిప్పుపెట్టుకొన్నారని కూడా జనం అంటున్నారు... నా ఓర్పుపోయింది. ఇక ఆపుకోలేకపోయాను.

"జనం అనటంలేదు. రైతులు ప్రచారం చేస్తున్నారు. వాళ్ళ పత్రికలు ఒకటో అరో ప్రచారం చేశాయి. వాళ్ళు పెద్దలు. ఆ రక్తమే మీలోనూ వుంది. మీకు నిజం కనబడదు. నన్ను నమ్మండి. లేదా మా వూరు వెళ్ళి విచారించండి. కూలీ నాలీ జనాన్ని ఆ ఇండ్లకు నిప్పుపెట్టింది మా తమ్ముడు. రెండెకరాల భూస్వామి; కేవలం రైతుబుద్ధితోనే నాదీ పని చెయ్యలేదు పెద్ద రైతులు మా దరిద్రాన్ని వాడుకున్నారు. డబ్బిచ్చి, ఎప్పట్నుంచో హరిజనులు చేసుకుంటున్న బంజరును లాక్కొని ఇస్తామని ఆశపెట్టి" జయచంద్ర ముందు నేను ఏడవలేదు. జయచంద్ర బదులు మాటాడలేదు.

ఈ మా నిశ్శబ్దాన్ని. పార్కులో రేడియో సంగీతాన్ని చీల్చుకుని ఏవో నినాదాలు వినిపించాయి. మేమిద్దరం రోడ్డు మీదికి వచ్చాం. రోడ్డు మీద ప్రదర్శన. మావూరి హరిజనుల సంబంధమైన ప్రదర్శన. ఆడా, మగా, పిల్లాపీచూ ముసలీ ముతకా ప్రదర్శన. జనం పెద్దగా లేరు. రోడ్డు కటూ ఇటూ నిలబడి ఇదేదో తమాషా కింద కొట్టిపారేస్తున్న మనుష్యుల్ని-వాళ్ళ నవ్వుల్ని, వ్యాఖ్యానాల్ని పట్టించుకోకుండా పట్టుదలతో క్రమశిక్షణతో ముందుకు సాగిపోతున్న జనం ...

నా రక్తంలో ఏదో అలజడి. జయచంద్రతో మాట్లాడదామని పక్కకు తిరిగి చూశాను. నా పక్కన జయచంద్ర లేడు. కథకుడు జయచంద్ర. ప్రదర్శన జనం మధ్య కనిపించాడు. నాకేమయింది? పాతకుణ్ని నేను ఇంకా రోడ్డు పక్కనే నిలవనా?

★


ఉచితం !! **ముత్యాల సరాలు** FREE !!

## మధ్యవర్తియైన క్రీస్తు

అమెరికా దేశపు అధ్యక్షుడైన అబ్రహాం లింకన్ కార్యాలయము ప్రాంగణములో ఎంతోమంది ప్రెసిడెంటుగారి దర్శనార్థం వేచియున్నారు. వారి మధ్యలో సైనికుని దుస్తులు ధరించుకొన్న ఒక సైనికుడుకూడ ప్రెసిడెంటుగారిని దర్శించాలనే ఆశతో వచ్చియున్నాడు. వీరంతా కనిపెట్టుకొనియుండగా వారిమధ్య లింకన్ కుమారుడు "టెడ్" వచ్చి కూర్చున్నాడు. సైనికుని దుస్తులు ఆ పసిబాలుణ్ని ఎంతగానో ఆకర్షించినవి. వెంటనే వాడు సైనికుని ప్రశ్నించసాగాడు. సైనికుడు యుద్ధభూమిలో తన చేతిని పోగొట్టుకొని మొండిచేతితో నున్నాడు. ఆ మొండిచేయి ఆ పసివాడ్ని ఎంతగానో ఆకర్షించింది. ఆ పసిహృదయములో ఎన్నెన్నో వింతవింత బాధలను రేకెత్తించాయి. ఆ చేతిని ఆ సైనికుడు యుద్ధములో ఎలా పోగొట్టుకున్నాడో ఆ సంగతి సందర్భాలన్నిటిని గుచ్చి గుచ్చి అడిగి తెలుసుకుంటున్నాడు. సైనికుడు మాత్రం ఆ బాలుని వంగతులేమి తెలియనందున తన బాధలన్నిటిని వాడితో చెప్పుతూ మాటల సందర్భంలో తాను అతిప్రాముఖ్యమైన పని ఒకటి జరిగించుటకు అబ్రహాం లింకన్ దర్శనార్థం వచ్చియున్నాడని తెలియపరిచాడు. వెంటనే ఆ బాలుడు 'ఆయన నా తండ్రి. నిన్ను ఆయన దగ్గరకు తప్పకుండ తీసుకుపోతాను' అని లోనికి పరిగెత్తాడు. ఇంతలో అధ్యక్షుని కార్యదర్శి వెలుపలికి వచ్చి ఇంక ఈ రోజు ప్రెసిడెంటుగారు ఎవ్వరిని చూడదలచుకోలేదని, అందుకే ఇంక అక్కడ వేచియున్నవారు వెళ్ళిపోవచ్చునని తన అధికార ధోరణితో పలికాడు. సైనికుడు తప్ప అందరు నిష్క్రమించారు. ఆ యన వెళ్ళకుండ అలాగే కూర్చునియున్నాడుట. అక్కడున్న బంట్రోతు "ఇంక వేచియుండుటవలన లాభం శూన్యం, దయచేసి ఇంక వెళ్ళండి" అని మరియొక్కసారి హెచ్చరించాడు. సైనికుడు తన స్థలము నుండి కదలలేదు. 'అయ్యా! ప్రెసిడెంటుగారి కుమారుడు "టెడ్" నన్ను తప్పకుండ తన తండ్రియొద్దకు తీసుకువెళ్తానని హామి ఇచ్చాడండి' అన్నాడు. "ఆయన కుమారుడా, ప్రెసిడెంటుగారు తనకు ప్రాణప్రియుడైన ఈ కుమారుని మాటను ఎన్నడూ కాదనరు' అని పలుకుచుండగానే "టెడ్" పరుగెత్తుకొనివచ్చి సైనికుని తోడుకొని తండ్రియొద్దకు చేరి సైనికుని మనవిని తండ్రికి వినిపించి ఆయన కెలాగయినా సహాయం చేయవలసిందని తండ్రిని వేడుకున్నాడు. "కుమారుని మాటను మన్నించి ప్రెసిడెంటుగారు ఆ బీదసైనికుని మనవిని ఆలకించారు".

మనకందరికీ తండ్రిలాటి దేవుడొక్కడున్నాడు "సాధారణ మానవులైన మన ప్రార్థనలు ఆకాశమంటున్న ఆ గొప్పదేవునికి నిజంగా వినిపిస్తాయా?" అని అనుమానించకండి, మీరు కోరుకున్న మనవులను దేవునికందజేస్తూ మనకోసం దైవసన్నిధిలో వాదించే ఒక పరలోకపు వకీలు దేవుని ప్రేమించే బిడ్డలందరికీ వున్నాడు. ఆయనే దైవకుమారుడైన ఏసుక్రీస్తు. ఆయన ఈ లోకములో మండగ మనవలెనే శోధింపబడినను ఆయన పాపములేనివాడుగా నుండెను. గనుక మనము కనికరింపబడి సమయోచితమైన సహాయము పొందునట్లు ఆయన మనకోసం దేవుని వేడుకొనగలడు. పరలోకమందును భూమి మీదను సర్వాధికారము పొందిన ఈ ప్రభు మీ ప్రార్థనలు దైవసన్నిధిలో కృపాసనము యొద్ద వినబడునట్లు మీకు తోడ్పడగలడు.

అలాగైతే మీరు మొర పెట్టినప్పుడు మీకు సహాయం తప్పదు.

—చదలవాడ చంద్రమతీదేవి.

ఉచితం ఉచితం ఉచితం

మీకు బైబిల్‌కు సంబంధించిన ఉచితంగా లభించే అందమైన పుస్తకాలు కావాలనుకుంటే, ఒక పోస్టు కార్డు మీద మీ అడ్రసు స్పష్టంగా వ్రాసి మాకు పంపండి. పోస్టు ఖర్చులు కూడా మేమే భరించి ఉచితంగా పుస్తకం పంపుతాము. Hope

ఎస్. జాన్ డేవిడ్.
నిరీక్షణ,
పోస్టు బాక్సు : 12,
చిలకలూరిపేట.
గుంటూరు జిల్లా (A. P.)
A.M.G

Gospel Message Inserted by Mr S. John David
for A.M.G. Through Hope Advertising.